REGD: NO H 18 విడిప్రతి 0-20 పై. 2-7-65 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 26

## చెంచురామానాయుడుగారికి మంత్రిత్వ మివ్వాలని నెల్లూరులో సూచన?

ఆశ్చర్యము, ఆసక్తి కలిగించే యీ వార్తను మీరు విన్నారా? అలపాటి స్థానంలో శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారికి మంత్రిత్వాన్నివ్వవలసిందిగా గత వారంలో ముఖ్యమంత్రిగారు నెల్లూరు కొచ్చినపుడు సూచించడం జరిగిందట. ఈ సూచించినవారిలో శాసనసభ్యులుకూడా కొందరున్నారట. చెంచురామానాయుడుగారు వర్గ రాజకీయాలకు సంబంధించి వివాదరహితుడని, నీలం సంజీవరెడ్డిగారికికూడా విహితుడని, ఉత్తముడని అందువల్ల వారిని మంత్రిగా తీసుకోడం బాగుంటుందని సూచనదార్లు వెలిబుచ్చారట. ఈ సూచన వెనుకవున్న మనఃపూర్వకత యెంతో, బలంయెంతో తెలియదు.



పెన్నానది ఒడ్డున 26 తేది సోమశిల ప్రాజెక్టు ప్రదేశాన్ని పరిశీలిస్తున్న-ప్రాజెక్టు వివరాలను చర్చిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, ముఖ్యమంత్రి, శ్రీ ఏ. సి. ప్రభృతులు. (ఫోటో: ఎతిరాజ్)

# మంత్రివర్గంలో మార్పు

## అలపాటి స్థానంలో గొట్టిపాటి పేరు

### బి. వి. సుబ్బారెడ్డిగారికి మంత్రిత్వ ఆకాంక్ష-నూకలవారి శాఖలమార్పు?-రాజధానివర్గాల వూహాగానాలు

పొన్నలూరు రామచంద్రారెడ్డి – వెంకటసుబ్బమ్మ

**ప్రభుత్వ కళాశాల**

**విడవలూరు**

కోవూరు తాలూకా - నెల్లూరుజిల్లా.

★ ★ ★ ★

1965 లాగైనుండి పి. యు. సి. తరగతులలో విద్యార్థులు చేర్చుకొనబడుదురు. సైన్సు - సబ్జక్టులు కూడా వుండును.

పూర్తి వివరములు, అప్లికేషను ఫారములు విడవలూరు జిల్లా పరిషత్ హైస్కూలు హెడ్మాష్టరువారి వద్దనుండి రు. 0–50 పైసలు చెల్లించి పొందవచ్చును. పోస్టుద్వారా కావలసినవారు రు. 0–50 పైసలు M. O. ద్వారా పంపి M. O. కూపనుతోపాటు తగినంత పోస్టేజితో స్వంతదిరునామాగల 9×9 కవరు జతపరచవలెను. పోస్టలుఆర్డర్లు అంగీకరించబడవు.

పూర్తిచేయబడిన అప్లికేషను ఫారములు ఇతర వివరములతో విడవలూరు జిల్లాపరిషత్ హైస్కూలు హెడ్మాష్టరుగారికి దాఖలు చేయవలయును.

**విద్యార్థులకు హాస్టలువసతి ప్రయత్నములు జరుగుచున్నవి.**

ఇట్లు,

కోడూరు శ్రీనివాసులురెడ్డి, కమిటీ కార్యదర్శి.

బి. స్వామిదాసు, డి. ఇ. ఓ. నెల్లూరు.

రాజకీయ వర్గాల్లో రాష్ట్రమంతటా ప్రస్తుతం ఏ విషయమై వూహాగానం జరుగుతున్నదో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదనుకుంటాను.

కొత్తమంత్రి, లేక మంత్రులు ఎవరు? అసలు మంత్రివర్గంలో మార్పులు

**హైదరాబాదులేఖ**

మా విలేఖరి

వుంటాయా? ఉంటే ఏ విధంగా వుంటాయి?-ఇలాంటి వూహాగానాలన్నింటికీ స్వస్తి చెప్పాలనేమో ముఖ్యమంత్రిగారు ఇటీవల విలేఖరులతో యిక్కడ మాట్లాడుతూ, "నేనీ విషయమై ఏమాత్రం ఆలోచన చేయలేదు; నా మెదడులో, యింతకంటే ఎంతో ముఖ్యమైన విషయాలు, నాల్గవ పంచవర్ష ప్రణాళిక, ప్రాజెక్టులాంటివి ఎన్నో వున్నాయి ప్రస్తుతం" అన్నారు.

ఇలా ఆయన చెప్పినప్పటికీ ఊహాగానాలేమీ ఆగలేదు. ఆగవుకూడా. ఆగుతాయని ముఖ్యమంత్రికూడా ఆశించివుండరు. కాని యిలా చెప్పినందువల్ల కనీసం తన మనసులో విషయాలను బయటపెట్టనవసరముండదు.

ఈపాటికన్నాతే ఎం. ఎల్. ఏ.లనుంచి ముఖ్యమంత్రిపైన ఒత్తిడి హెచ్చుతున్నది. ఈ ఒత్తిడి వివిధ ప్రాంతాలనుంచి వస్తు

—కొరవ 7 వ పేజీలో

# సోమశిల ప్రాజెక్టు

## నాల్గవ ప్రణాళికలో ఆశలేదా?

సోమశిల ప్రాజెక్టును నాల్గవప్రణాళికలో చేర్చడం సాధ్యమయ్యే పనికాదని, నిర్మాణంలోవున్న ప్రాజెక్టులు పూర్తి అయిన తర్వాత ఐదవ ప్రణాళికలో దీన్నిగూర్చి ఆలోచించవలసి వుంటుందని, అందువల్ల ప్రజలలో అనవసర ఆశలు కల్పించవద్దని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు 26 తేది నెల్లూరులో ఇష్టాగోష్ఠి సంభాషణలలో స్పష్టంగా చెప్పినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారుమాత్రం మద్రాసుకు మంచినీటి సరఫరా చేసే సందర్భంలో వుభయతారకంగా నాల్గవప్రణాళికలోనే సోమశిలను చేపట్టడం సాధ్యమనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారని; దీనికి అమెరికా తదితర చోట్లనుండి ధనసహాయం పొందవచ్చుననే ఆశాభావాన్నికూడా వారు వ్యక్తంజేశారని; ముఖ్యమంత్రిగారుమాత్రం విదేశీ సహాయాన్ని పొందడం కేంద్రం చేయవలసినపని అని, రాష్ట్రప్రభుత్వానికి అధికారంలేదని చెప్పారని తెలుస్తున్నది.

(కొరవ 7 వ పేజిలో)

**140 మామిడి మానుల వేలం**

* * * *

కోట సమీపం గూడలి గ్రామంలోని చెక్కలకు వుపయోగపడు 140 మామిడి మానులు 11-7-1965 తేదీ ఆదివారము మధ్యాహ్నం 2 గంటలకు గూడూరు సమీపంలోని రైటర్‌సత్రంలో వేలము వేయబడును.

—— వివరములకు ——

మాలెపాటి వీరరాఘవరెడ్డి - గూడలి.

# వియత్నాంలో ఇండియాజోక్యం


## శాస్త్రిమార్గంలో న్యూయార్క్ టైమ్స్ హితవు

భాగ్యశాలి, శాస్త్రి!

పెద్దల నడుపులు వృధాపోవునా? అదృష్ట వంతుణ్ణి చెరిచేవాడులేడు, దురదృష్ట వంతుణ్ణి......!

నిజానికి, భారత ప్రధానమంత్రి పెట్టి పుట్టినాడు. ప్రజాస్వామిక లోకమంతా (కొందరు ప్రత్యక్షంగా, మరికొందరు పరోక్షంగా) వియత్నాంలో మన జోక్యాన్ని ఆకాంక్షించారు. అమెరికా అధ్యక్షుడు మన ప్రధాని అమెరికా పర్యటనను వాయిదా వేయించడానికి అంతరంగికంగా యిదే కారణమని అన్నారు.

దినపత్రికవృడు జూన్ 20 'న్యూయార్క్ టైమ్స్'లో సంపాదకీయంగా యిట్లా వ్యాఖ్యానించారు. "వియత్నాంలో బాంబుల ప్రయోగాన్ని మరొకపర్యాయం ఆపుదల చేయవలసిందని భారత ప్రధానమంత్రి గావించిన విజ్ఞప్తిని ప్రెసిడెంటు జాన్సన్ అంగీకరించడం మంచిది. శాస్త్రి ప్రతిపాదనను ఒప్పుకుంటే, జాన్సన్ ఒక్క రాయితో అనేక పక్షులను కొట్టగలడు. ఇండియా ప్రధానితో తనకు చెడిన సంబంధాన్ని తిరిగి చక్కచేసుకోవచ్చును. రాబోవు ఆఫ్రాసియా మహాసభలో, అంతర్జాతీయంగా నిర్మాణయుక్తంగా జేసిన కృషి కోసం ఇండియాను అభినందిస్తారు; ఆ కూటమిలో దాని ప్రతిష్ఠ పెరుగుతుంది. అందుకు జాన్సన్ సహాయపడిన వాడవుతాడు. వియత్నాంలో మళ్ళీ రాయబారాలు జరపడానికి రష్యాకు ఒక అవకాశాన్ని యిచ్చినట్లవుతుంది. ఆల్జీర్సు మహాసభలో అలీనరాజ్యాల శాంతివాదానికి పట్టుచిక్కి, అతివాదులు అమెరికామీదనూరే కారాల మిరియాల వంటాంగానికి బలం తగ్గిపోతుంది. ఉత్తరవియత్నాం, ఎర్రచైనా ముద్దాయిలని తేలిపోతుంది. వియత్నాం చర్చల మహాసభకు సైతం జాన్సన్ దారితీసిన వాడవుతాడు. అంతేకాక, ఐక్యరాజ్యసమితికి యిరవైయవ జన్మదినపు కానుకను గొప్పగా ప్రసాదించడానికై అందిన ఈ



భాగ్యశాలి శ్రీ శాస్త్రి

మహదవకాశాన్ని జాన్సన్ జారవిడువరాదు."

• • •

కాని, కాలం అప్పటికేమించిపోయింది. ఆల్జీరియా విప్లవం పాలబడినది. రష్యా వియత్నాం విషయమై రాబోయే కామన్వెల్తు రాయబారులను స్వీకరించలేనని చెప్పింది. ఈవిధంగా అమెరికా 'ప్రభుత్వవాణి' అనదగిన ఆ పత్రికారాజం అనుకున్న ఫలితాలు దూరమైపోయినవి.

కాని, ఇప్పటికైనా, అమెరికా అధ్యక్షుడు పిచ్చిప్రతిష్ఠను విడిచి, 'న్యూయార్క్ టైమ్స్' హితవును అనుసరిస్తే, కొంతవరకు పరిస్థితి చక్కబడవచ్చును.

అమెరికా అధ్యక్షుని బ్రహ్మాండమైన ప్రకటనలకూ, అమెరికా ప్రభుత్వ నీతికీ ఎందుకనో ఒక వైరుధ్యం యేర్పడింది. అందువలన, రష్యా విధిలేక యెదటివారి కూటంలోకి లాంఛనప్రాయంగా యీడ్వబడినది.

ఇండియా మూలంగా రష్యాను అమెరికా దగ్గరకు లాగుకుని ప్రయత్నిస్తే, వియత్నాంతోబాటు మిగిలిన సమస్యలు పరిష్కారం కాగలవు.

• • •

బెన్‌బెల్లా పతనానికి కారకులెవరు? వారెట్టివారు? ఎవరో తెలిసింది. వారెట్టివారనగా—ఇటలీ కమ్యూనిస్టుపార్టీ దినపత్రిక 'యూనితా' పరిగణన ప్రకారం వారు కమ్యూనిస్టులంటే గిట్టనివారు. అంటీ-కమ్యూనిస్టులనే పదం ఆంగ్ల తర్జుమాలో వాడబడినది.

ఐతే, అటువంటివారిని ఎర్రచైనా యెట్లా బలపరుస్తుంది? లోగడ చైనాలో జంగ్-కై-షేక్ వలె బెల్లా వారసుడైన బౌముద్దీన్ నాటకమాడుతున్నాడా? ఎర్రటివారు మునుపటికాలంలో ఒక మహాయోగంగా సాధించిన తంత్రాంగాన్ని జంగ్-కై-షేక్ నేర్చుకొని గురువులకు పంగనామాలు పెట్టినాడు. నమ్మింది, దగ్గరకు

# లోకసంచారి

## * జాన్సన్ పిచ్చిప్రతిష్ఠనువదలి ఈహితవునుపాటిస్తే పరిస్థితి చక్కబడుతుంది

## * బెన్‌బెల్లా పతనకారకు లెట్టివారు?

## * కామన్వెల్తులో రోడిసియాసమస్య: పాకిస్థాన్‌పై ఆఫ్రికారాజ్యాల ఆగ్రహం

## * నాజర్-చౌ ఎన్ లై కౌగలింతలు

రప్పించి,కొన్నివేలమంది కమ్యూనిస్టులను, వారి అనుచరులను నరికించివేశాడు. కాని, ప్రపంచ చరిత్రగతిని పూర్తిగా విస్మరించిన చౌ-ఎన్-లాయ్ వంటివారికి పాత స్వానుభావాలుమాత్రం గుర్తుకురావేమో? ఎర్రచైనానేతలు ప్రోత్సహించే ప్రతి ఆఫ్రాసియారాజ్యం తమకు త్వరలో ఎదురు తిరిగేదేనని గుర్తుంచుకోవడం మంచిది. రష్యాను మించిపోవలెననే కుతూహలంతో ఆత్మహత్యాసదృశ ప్రయత్నంలో చైనా పడిపోయింది. దానికిక తిరుగులేదు.

• • •

ప్రతిష్ఠకోసం ఆల్జీరియాలో మహాసభను జరిపింతామని బెల్లావారసులన్నారుగాని, బెల్లాకు అనుకూలమైన ప్రదర్శనలను అణచడంతోనే వారికి సరిపోతున్నది.

బెల్లా ప్రాణాన్ని కాపాడవలసిందని అనేక ఆఫ్రికారాజ్యాలు అభ్యర్థించినవి.

ఆల్జీరియాలో ప్రభుత్వం మారిందిగాని ప్రభుత్వనీతి మారలేదని అన్నారుగనక, ఆల్జీరియాలో ఏర్పడిన కొత్త ప్రభుత్వాన్ని

—కొరవ 11-వ పేజీలో

# వారం... వారం...

దేశభ్రమరి

# కచ్ తీర్పు మాయాజాలంలో మన ప్రధాని పడతారా?

కచ్‌లోకి వెలుపలి తీర్పరులొస్తారా? అందుకు శాస్త్రి అంగీకరిస్తాడా? ఈ పథకమే గనక అమలుజరిగితే, ఈ రాజ్యం కాంగ్రెస్‌పార్టీ చేతిలో వుండడం చాల కష్టమైపోతుంది. భారతీయ జనసంఘానికి అధికారాన్ని అప్పగింతలు చేసినట్లేనని కాంగ్రెస్‌వాదులు భావించి, భవిష్యత్తులో అందుకనుగుణంగా సర్దుబాట్లు చేసుకోవచ్చును.

బెర్‌ట్రాండ్‌రస్సెల్ ఇందుకేనా



డాక్టర్ లోహియా

అయూబ్‌ఖాన్‌తోనూ, శాస్త్రితోనూ లండన్‌లో చర్చించింది? ప్రతిచిన్న తగాదాలోనూ ప్రపంచయుద్ధమే కన్పిస్తుందీయనకు. అందువల్ల ఏదోఒకవిధంగా దానిని తప్పించడానికి పూనుకుంటాడు. ఈపూనిక మంచిదే.

కాని, నాయింట్లో నీవు కొలటి, లేచిపోవడానికి నిరాకరిస్తే, తన్నితరమడం నా విధి. న్యాయమైనలోకం నా పక్షాన వుండవలెను. అంతేగాని, మాకలహంవల్ల శాంతికి భంగం వస్తుందిగనక, ఉభయులు రాజీపడండని కోరడంలో అర్థమేమిటి?

తీర్పరుల తీర్పువచ్చేవరకూ దురాక్రమణ అట్లేవుంటుంది.

చైనాకు 14,000 చదరపుమైళ్ళ విస్తీర్ణంగల భూమినిన్ని, కొలంబో తీర్పు తగాదాలోపడి చూస్తున్నాము. మళ్ళీ చైనా మీదపడితే, రక్షించుకోడానికి సిద్ధపడినాము.

ఇదీ అంతేకాదా చివరకు?

కచ్ తీర్పరులు మొగ్గురకు. మనం కోరు

—కొరవ 12 వ పేజీలో



